విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19,అక్టోబర్ 2023

పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు వాటి నిర్వహణకు ప్రతి సంవత్సరం స్కూల్ గ్రాంట్ రూపంలో పాఠశాల నిర్వహణ నిధులను విడుదల చేయాలని ఎస్ టి యు మండల ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఆర్థిక కార్యదర్శిహజి మస్తాన్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ బుధవారం స్థానిక వస్తువు కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 2022-2023 విద్యా సంవత్సరానికి గానూ కేవలం 40% మాత్రమే నిధులు విడుదల చేశారని ఇప్పటివరకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యొక్క నిర్వహణ ఖర్చులను వారే స్వంతంగా ఖర్చు చేశారని ఈ విద్యా సంవత్సరంలో (2023-2024) కూడా ఐదు నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు పాఠశాల నిర్వహణ కోసం నిధులు విడుదల చేయలేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు నాయకులు వెంకట్ నాయక్ ఎస్.టి.యు ,సోషల్ మీడియా కన్వీనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శిగా దస్తగిరి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఎపి రాష్ట్ర నూర్బాష దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ ఎస్ బాజీ ఆదేశాల మేరకు మండలంలోని ముత్యాల పాడు గ్రామానికి చెందిన కదిరి దస్తగిరిని నంద్యాల జిల్లా నూర్బాష దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర నూర్బాష దూదేకుల ముస్లీ కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. జిల్లా సంఘం తరుపున క్రీయాశీలకంగా వ్యవహారిస్తూ సంఘానికి తమ వంతు సేవలు అందిస్తూ దూదేకుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఇంటి వద్దకే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తోందని ఆయన అన్నారు. నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్‌తో పాటు వివిధ స్పెషలిస్టు వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ రిఫరల్, బ్లడ్ టెస్ట్, బిపి, షుగర్ పరీక్షలు, ఫార్మసీ, న్యూట్రిషన్ కౌన్సిలింగ్ తదితర సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంపీడీవో సుగుణశ్రీ, ఎంపిటిసి బొజ్జ హరినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తాడి శివారెడ్డి, గ్రామ వైసిపి నాయకులు, వైద్య అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని గోవిందపల్లె గ్రామంలో వివిధ రకాల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా ప్రత్యేక అధికారి గోవింద నాయక్ బుధవారం పరిశీలించారు.ఎంపీపీ నిధుల నుండి గ్రామంలో రూ.9 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.5 లక్షలతో నిర్మించిన చెత్త సంపద కేంద్రం, ఎంపీ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు పనులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ ను గ్రామంలోని మౌలిక వసతులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.

కులాల మధ్య చిచ్చు పెడుతున్న ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : కులాల మధ్య చిచ్చుపెట్టి మత రాజకీయాలను చేస్తూసీఎం జగన్మోహన్ రెడ్డి ఇతర కులాలను (జీవో నెంబర్ 52 ఎస్టీ కులంలో బోయా బొంతు ఇతర కులాల వారిని చేర్చాలని) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా తప్పు అని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు పేర్కొన్నారు. రాముడు మాట్లాడుతూ గిరిజన కుల సంఘాలు ధర్నాలు రాస్తారోకలు ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిన దీనిపైన సీఎం ఎటువంటి నిలుపుదల ప్రయత్నం చేసినట్టు ప్రెస్మీట్లో చెప్పలేదని విమర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు సభకు వస్తున్న తరుణంలో గిరిజనులంతా ఏకమై సీఎంని కలిసి వినతి పత్రం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

యువకుడు అదృశ్యం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన గోన దుర్గ ప్రసాద్(22) సంవత్సరాల యువకుడు అదృశ్యమైనట్టు ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు దుర్గాప్రసాద్ నంద్యాలలోని సూర్య స్టోర్స్ లో పనిచేస్తూ ఉండేవాడన్నారు. రోజు మాదిరిగానే డ్యూటీకి వెళుతున్నాను అని ఇంటిదగ్గరచెప్పి కనిపించకుండా పోయాడన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. అదృశ్యమైనయువకుని ఆచూకీ తెలిసినవారు ఎస్సై రుద్రవరం ఫోన్ నెంబర్91 21101171,ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని ఆయన కోరారు తెలిపారు.

విషయం తాగి మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - బనగానపల్లె : విషం తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన బనగానపల్లెలో చోటుచేసుకుంది. ఫకీర్ పేట కాలనీకి చెందిన షేక్ పర్వీన్ 29 సంవత్సరాలు ఇంటి బయట విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతదేహానికి ప్రభుత్వ ఆసుపత్రి నందు శవ పరీక్ష నిర్వహించారు. ఈమెకు ఒక కుమారుడు కలడు భర్త మరణించడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేస్తున్నారు.

చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాజమండ్రి జైలులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ సర్వ నరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించినట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు తెలిపారు.టిడిపి నాయకులు పగడాల గంగాధర్,మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ పాములేటీలుకలసి సర్వ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డలో బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస్ జగన్ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు.చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయించి వైసిపి పండగలు చేసుకోవడం దారుణం అన్నారు.సమస్యలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయించి జైలుపాలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

బైర్లుటిలో వన్యప్రాణుల వేటగాళ్ల పట్టివేత

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : బైర్లుటి లోనే పెద్దనంతపురం సెక్షన్ లో వన్య ప్రాణులను వేటాడుటకు సిద్దాపురం గ్రామ కు చెందిన పీట్ల శేఖర్ ,పీట్ల కుమార్ ,పీట్ల ప్రదీప్ ,వీరి ముగ్గురిని పట్టుకున్నారు. వీరితో కలిసి వచ్చిన ముగ్గురు బత్తాల జీవరత్నం పీట్ల ఏసుదాసు పీట్ల మహేష్ వారు అక్కడి నుండి తప్పించుకున్నారు. వీరి కోసం గాలిస్తూ త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపి ఆ ముగ్గురిని జడ్జి ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు పంపడం జరిగినదన్నారు. అడవిలోకి ప్రవేశించినందుకు వన్యప్రాణుల చట్టం ప్రకారం శిక్షించబడదరని రేంజ్ ఆఫీసర్ రామకోటి తెలియజేశారు.

జీపీఎస్ రద్దు కు ఉద్యమాలే శరణ్యం

విశాలాంధ్ర -నంద్యాల : జీపీఎస్ రద్దు కు ఉద్యమాలే శరణ్యమని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఆజంబేగ్ పేర్కొన్నారు. ఎస్టియు నంద్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆజం బేగ్, మౌలాలి, రాష్ట్ర సహాధ్యక్షులు చంద్ర శేఖర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ముఖ్య నాయకుల సమావేశములో ఉపాధ్యాయుల సమస్యలపై విస్తృత స్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాదయాత్ర సమయంలో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు మంత్రుల సబ్ కమిటీ పేరిట కాలయాపన చేసి చివరకు సిపిఎస్ రద్దు సాధ్యం కాదని, జిపిఎస్ ను ఏకపక్షంగా శాసనమండలిలో ప్రవేశపెట్టి సంఖ్యాబలం కారణంగా ఆమోదించడం ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారని, రాబోవు కాలంలో ఏ పార్టీ అయితే సిపిఎస్ రద్దుకు హామీ ఇస్తుందో వారి పక్షానే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓటు వేసి గుణపాఠం తెలియజేస్తామన్నారు. ఈ నెల 20,21న ఎస్టియు ఆధ్వర్యంలో సమస్యలపై సమరం ప్రారంభమవుతుందని కనుక పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు శివశంకర్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు శివశంకర్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడు ఎరుకల పేటలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : గోస్పాడు ఎరుకలి పేటలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గోస్పాడు గ్రామంలోని ఎరుకలిపేటలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి హరినాథ్ ఆధ్వర్యంలో గిరిజన సమాఖ్య నాయకులు నరసింహులు నాయకత్వంలో కాలనీవాసులు బుధవారం గ్రామ సచివాలయ కార్యదర్శి ప్రసాద్ కు మెమోరాండం అందజేశారు. గ్రామంలో అనేక సమస్యలున్నప్పటికీ ఇటు రాజకీయ నాయకులు గాని అటు ప్రభుత్వ అధికారులు కానీ ఎరుకలకాలనీ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎరుకలిపేట సమస్యలపై స్పందించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజ్ ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని లేదంటే తీవ్ర ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మౌలా, ఎరుకలిపేటవాసులు సుబ్బమ్మ, కృష్ణవేణి, మల్లికా శాంతి, పోతులూరయ్య, అశోక్ బాల వీరయ్య, గోపాల్, వెంకటేశ్వర్లు తదితర పాల్గొన్నారు.

పేదవారి సొంతింటి కలే ప్రభుత్వం లక్ష్యం



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రతి పేదవారికి సొంత ఇండ్లు ఉండాలన్న కలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిజం చేశారని ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, ఆర్థిక శాఖ మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మున్సిపల్ శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్ లు అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో టిడ్కో గృహాల ప్రారంభోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హాజరయ్యారు. జల వనరుల శాఖ రాష్ట్ర సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి,శాసనసభ్యులు గంగుల నాని, నంద్యాల జిల్లా కలెక్టర్ మన్ జీర్ జీలాని, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో 1392 గృహాలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.దసరా,దీపావళి పండుగలు ముందే వచ్చినట్లుగా ఇక్కడి వాతావరణం కనిపిస్తుందన్నారు. ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ పేదవాడి సొంతంటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి కోసం ముఖ్యమంత్రి జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు.గత టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్లను ప్రారంభిం చారని వారి హయాంలో 10 శాతం అయితే మిగిలిన 90 శాతం మనం పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో అన్ని స్కామ్ లేనని మన ప్రభుత్వము వచ్చాక రివర్స్ టెండరింగ్ చేసి రాష్ట్ర ఖజానాకు వందల కోట్లు మిగిల్చామ న్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు చేస్తే ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో వారి అనుచరులు నిరసనలు చేశారే గాని మన రాష్ట్రంలో ప్రజలు ఎవరు స్పందించలేదని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో మన ప్రభుత్వానికి మద్దతు పలుకుతారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ సామూహిక గృహప్రవేశాల ప్రారంభోత్సవానికి నేను రావడం ఆనందంగా ఉందన్నారు. 23 ఎకరాల్లో టిడ్కో ఇండ్లు నిర్మించి లబ్దిదారులకు అందజేయడం జరిగిందని ప్రస్తుతం ఈ స్థలం విలువ 100 కోట్లు ఉంటుందన్నారు. ప్రజల కష్టాలను చూసి ఆనాడు పాదయాత్రలో పేద వారందరికీ సొంతిల్లు కట్టించి ఇస్తామని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేర్చారన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం మరో ఊరుగా అభివృద్ధి చెందుతుందని మీ ఇళ్లను చక్కగా చూసుకోవాలని కోరారు. మీ ఆశలను నెరవేర్చిన సీఎం ,మీశాసనసభ్యులు గంగుల నానికి రాబోయే ఎన్నికల్లో మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం పుట్టాలమ్మ ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ జనరల్ సెక్రటరీ బాబులాల్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి , ఇరిగేషన్ చైర్మన్ కర్రా గిరజా హర్షవర్ధన్ రెడ్డి, ఎంపిపిలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వీరభద్రుడు, కౌన్సిలర్ గోట్లురు సుధాకర్ రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి,పాల్గొన్నారు.

మమ్మల్ని చంపాడం ఆపండి

స్కావెంజర్స్ రాష్ట్ర కన్వీనర్ పెన్నోబిలెసు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : రాష్ట్రంలో మున్సిపాలిటీ లో పనిచేస్తున్నటువంటి స్కావెంజర్స్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు సరికాదని స్కావెంజర్స్ రాష్ట్ర కన్వీనర్ పెన్నోబిలెసు అన్నారు.బుధవారం ఆయన మున్సిపాలిటి కార్మికులతో కలసి ర్యాలీ రూపంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన కోవెలకుంట్ల లో అధికశాతం షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తేగలకు చెందిన వారే పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్నారని బహిరంగ మలవిసర్జన సామూహిక వ్యక్తిగత మరుగుదొడ్లు మురికి కాలువలను సెప్టిక్ ట్యాంకు లాంటి మానవ వ్యర్థాలను మనుషులతో శుభ్రం చేయుట నిషేధించడం జరిగిందని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు అయితే కోవెల కుంట్ల లో సఫాయి కర్మ దారి ఆందోళన 2021 నుంచి 34 మంది కార్మికులు పనిచేస్తున్నారని అందులో షెడ్యూల్ కులాలకు చెందిన వారే అధికంగా ఉండడం విశేషం అన్నారు వీరు పారిశుద్ధ పనులు చేస్తున్నప్పుడు అందులో నుంచి విషవాయువుతో కూడిన కాలుష్యాన్ని పీల్చడం వలన తీవ్ర అనారోగ్యాలకు గురికావడం లేకపోలేదన్నారు అందువలన దేశవ్యాప్తంగా సఫాయి కర్మ దారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా మమ్మల్ని చంపడం ఆపండి అన్న నినాదంతో బాధితులతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తపరుస్తున్నట్లు తెలిపారు కావున సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు జిల్లా కలెక్టర్ ఈ విషయం విచారణ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని తెలిపారు.

కూసుమాండ దుర్గగా శ్రీశైల భ్రమరాంబాదేవి

▶కైలాస వాహనంపై శివపార్వతులు
▶వైభవంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో దసరా ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజైన బుధవారం నాడు భ్రమరా ంబరిదేవి పుష్మాండదుర్గా అలంకారంలో శివపార్వతుని కైలాస వాహన సేవ లో భక్తులకు దర్శనమిచ్చారు ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను ఆలయ ఆగమ శాస్త్రానుసారంగా అర్చక వేద పండితులు నిర్వహించారు సాయంకాల ప్రత్యేక పూజలు అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకర ణలు చేసి నూతన వస్త్రాలతో అన్ని రకాల పూలతో అలంకరించి అలంకరణ పూజల ను అర్చక స్వాములు పూర్తి చేశారు అనంతరం మహా మంగళా రతులు ఇచ్చి మంగళ వాయిద్యాల నడుమ కళాకారుల విన్యాసాల నడుమ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ రాజగోపురం గుండా గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు ఈగ్రామోత్సవంలో స్వామి అమ్మవార్లను తిలకించి భక్తులు కర్పూర హారతుల తో నీరాజనాలు పలికారు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం శ్రీశైలం మాడవీ ధుల్లో ఎంతో వైభవంగా ముందుకు సాగింది ఈ విశేష కార్యక్రమంలో ఆల య కార్య నిర్వహణ అధికారి డి.పెద్దిరాజు దంపతులు ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



నవరత్నాలతో నవ శకానికి నాంది

విశాలాంధ్ర -అవుకు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి నవరత్నాలతో నవ శకానికి నాంది పలికాడు అని బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం అవుకు పట్టణం లోని ఒకటవ సచివాలయం పరిధిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లారాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, వైసిపి ముఖ్యనాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి,కాటసాని ఓబులరెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాటసానొతిరుపాల్రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి జయచంద్రరెడ్డిలు పాల్గొన్నారు. అక్రమ అరెస్టు ఆపకపోతే శాంతి భద్రతలకు విఘాతం.

నల్లమల అటవీ లో విశేష పూజలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : జైలులో నిర్బంధించిన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు టిడిపి శ్రేణులు పగడాల గంగాధర్ మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ పాములేటీలు కలసి సర్వ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అహోబిలం నాయకులు పగడాల గంగాధర్ ఎక్స్ ఎంపిటిసి లక్ష్మీనారాయణ మాజీ సర్పంచ్ పాములేటి తదితరులు పాల్గొన్నారు.

సైకో పాలనను సాగనంపుదాం....

విశాలాంధ్ర -డోన్ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిసైకోలా వ్యవహరిస్తుం డటంతో ప్రజలు విసుగు చెందారని సైకో పాలనను సాగనంపుదామని టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం డోన్ పట్టణంలో 2వ వార్డులో బాబుతో నేను రచ్చబండ, భవిష్యత్తుకి గ్యారెంటీ ప్రోగ్రాంను డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా సుబ్బారెడ్డి , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీపై సీఎం జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా పార్టీని ఇంటి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ఈ వార్డు పట్టణ బిసి సెల్ కమిటీ నాయకులు చికెన్ రాజు,ధనుంజయ, పోటోస్టడియో శ్రీను, వేంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, అడ్వకేట్ హారుణ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవులలో క్లాసులు నిర్వహించే విద్యాసంస్థలను సీజ్ చేయాలి



విశాలాంధ్ర-డోన్ : ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు రోజులుగా ప్రకటించాలని స్థానిక డోన్ పట్టణంలో ఉండే సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు దసరా పండుగ సందర్భంగా పరీక్షల అనంతరం విద్యార్థులకు సెలవులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ప్రవేట్ విద్యా సంస్థలు చదువును తయారు చేసే యంత్రాలుగా నిరంతరం సమయపాలన లేకుండా విద్యార్థులను ఒత్తిళ్ళకు లోనయ్యే విధంగాప్రైవేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలు మేరకు దసర సెలవులలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సెలవులు ప్రకటించాలని వారు కోరారు. అవన్నీ పట్టించుకోకుండా విద్యాసంస్థలను నడుపుతే వాటిని బంద్ చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సీజ్ చేసేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.అనంతరం క్లాసులు నిర్వహిస్తున్న ప్రవేట్ పాఠశాలలను బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డోన్ ముఖ్య నాయకులు మనోజ్, శశిధర్ రెడ్డి,సిద్ధార్థ, ఈశ్వర్, వంశీ ప్రసాద్, ధర్మతేజ, సురేంద్ర పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నాయకులు కోరారు. ఏఐటియుసి ఆటో వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఏఐటీయూసీ నాయకులు శీను, జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు అన్వర్, డోన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సోమయ్య, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు షాకీర్ పాల్గొని ధర్నా చేశారు. అనంతరం డిఆర్ఓ పుల్లయ్యకు ఆటో డ్రైవర్లకు పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, చలానా జీవో నెంబర్ 2131 రద్దు చేయాలని, ఆటో డ్రైవర్లందరికీ వాహన మిత్ర పథకం అందజేయాలని వినతిపత్రం అందజేశారు.

జిల్లావ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కమిటీలు



విశాలాంధ్ర - నంద్యాల : ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కమిటీలు వేయనున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆకుమల్ల రహీం పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సమావేశము నంద్యాల జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు ఆకుమల్ల రహీం అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి 7 మండలాల నుండి 25 మంది బాధ్యులు హాజరయ్యారని, రాబోవు రెండు సంవత్సరాలకు నూతన మండల,జిల్లా కమిటీల ఏర్పాటు విషయంలో సభ్యులందరి ఏకాభిప్రాయంతో నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తుందని, భవిష్యత్తు తరాలకు మెరుగైన ఉత్తమ సమాజాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డిపి మస్తాన్ వలి, కోశాధికారి సత్యనారాయణ, మహిళా విభాగం కన్వీనర్ చిలక ప్రసన్న కుమారి తదితర ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ముందుటా : చైర్మన్ ఆసియా

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణ అభివృద్ధి లో భాగంగా ప్రజా సమస్యలపై మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని విధాలుగా పట్టణాన్ని అభివృద్ధి చేయటంలో ముందు ఉంటామని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మరూఫ్ ఆసియా, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు రషీద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 8వవార్డు పరిధిలో నంద్యాల టర్నింగ్ సమీపంలోని నూతన సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముందుగా వార్డ్ కౌన్సిలర్ మిట్టకందాల మహబతుల మున్సిపల్ చైర్మన్ ఆహ్వానాన్ని పలికారు. అనంతరం టెంకాయలు కొట్టి పూజా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ రషీద్ మాట్లాడు తూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి చొరవతో పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలియజేశారు. పట్టణ ప్రజలకు 24 వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలు మౌలిక సదుపాయాలపై శ్రీకారం చుట్టామని తెలియజేశారు.మున్సిపల్ కౌన్సిల్ బృందం కలిసికట్టుగా అభివృద్ధి పనుల్లో ముందుకు వెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎస్ ఎస్ సయ్యద్ మీర్, వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, వార్డు కౌన్సిలర్లు రహిమాన్, మారుబోతుల విజయ్, పాణ్యం పార్వతి, రంగస్వామి, ప్రకాష్ రావు, షఫీవుల్లా, వైసిపి జిల్లా కార్యదర్శి తిమోతి, పాల్గొన్నారు.

గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - రుద్రవరం : రుద్రవరం మేజర్ పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో రూ,17.50 లక్షల గడపగడపకునిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ బైరి విజయలక్ష్మి, వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి సహకారంతో గడపగడపకు నిధులను కేటాయించి గ్రామంలోని ప్రధాన రహదారిలో ఎన్నో సంవత్సరాల నుంచి గుంతల మయంగా ఉన్న రోడ్డును 140 మీటర్ల పొడవున సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే తువ్వపల్లి తిప్పపై ఉన్న మోడల్ స్కూల్, విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లే సిబ్బంది విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19,అక్టోబర్ 2023

ఆక్రందన దీక్షలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు ఎనిమిది వందల కోట్లు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 మరియు 21వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాలలో రెండు రోజులపాటు ఆక్రందన దీక్షలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న తెలియజేశారు. ఈ మేరకు తేదీ 18న ఎస్టీయూ భవన్ కర్నూలు నందు జిల్లా అధ్యక్షులు ఎస్. గోకారి అధ్యక్షతన ఆక్రందన దీక్షలు గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు రావలసిన జీతభత్యాలు, కరువు బత్యం,11వ పిఆర్సి బకాయిలు,ఆర్జిత సెలవు బకాయిలు, భవిష్య నిధి బకాయిలు, జీవిత బీమా బకాయిలు మొత్తం కలిపి సుమారు 800 కోట్లు పెండింగ్ ఉన్నాయని, అనేక సమావేశాల్లో ప్రస్తావన తెచ్చి ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆగస్టు నెలలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలోనూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లామని, వారు సెప్టెంబర్ నెలలోగా అన్ని రకాల ఆర్థిక బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన తర్వాత కూడా చెల్లించకపోవడం అత్యంత బాధాకరమని, ప్రాతినిధ్యాలకు, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం తీర్మానాలకు విలువ లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. విధిలేని పరిస్థితిలోనే ఉపాధ్యాయుల ఆర్థిక అవసరాలు ముఖ్యంగా ఆర్జిత సెలవు, భవిష్య నిధి, 11వ పి ఆర్ సి బకాయిలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు ఈనెల 20 21 తేదీలలో ఆక్రందన దీక్షలు నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా కొత్తగా మంజూరు చేయలేదని, ఉన్న పోస్టులలోనే దాదాపు 5వేల పోస్టులు రద్దు చేయడం జరిగిందని, జీవో నెంబర్ 117, 3,4,5 తరగతుల విలీనం పాఠశాల విద్యకు గొడ్డలి పెట్టు లాంటిదని తక్షణం ఈ రెండింటిని ఉపసంహరించు కోవాలని, డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి 2019లో పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, జిపిఎస్ ను కూడా రద్దు చేయాలని, రానున్న సదరు ఎన్నికల్లో పాత పెన్షన్ అమలు విధానం ఏ రాజకీయ పార్టీలు అయితే వారి మేనిఫెస్టోలో చేరుస్తాయో అటువంటి వారితోనే కలిసి పనిచేయడానికి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులు మొత్తం 70 లక్షల మంది ఓటర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీకే జనార్ధన్ ఎస్టీయూ నాయకులు ,శ్రీధర్, దేవదాసు ,గోవింద నాయక్ ,ధనంజయ ,గోవిందు ,సురేష్ ,మురళీధర్ ,నారాయణస్వామి ,సుంకన్న, షఫీ వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి గారూ.. ఆలకించండి

- కరువు తాండవం చేస్తోంది.. ఒక్కసారి సమీక్షించండి..
- పశ్చిమ ప్రాంతంలో చినుకు జాడలేదు..
- 106 చెరువులకు హంద్రీనివా ద్వారా నీరు నింపండి
- పరిశ్రమల కోసం వేయి కన్నులతో యువత ఎదురుచూపు
- దుర్భిక్ష స్థితిలో ఉన్న రైతులకు రుణమాఫీ చేయండి
- గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి చేయండి
- జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : గౌరవ నీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి జిల్లా ప్రజలు వ్రాసు కొను విన్నపం ముఖ్యమంత్రి గారు కర్నూలు జిల్లా ముఖ్యంగా పశ్చిమ ప్రాంతం ఒకనాడు రాయలు ఏలికలో రతనాల సీమ కానీ నేడు వరుస కరువులతో కరువు సీమగా మారిపోయింది. ఇక్కడ ముఖ్యంగా పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలలో కరవు రక్కసి కాపురం చేస్తుంది. ఒక ఏడు అతివృష్టి, లేదా అనావృష్టితో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.ఈ ప్రాంతం రైతులు అప్పుల్లో, అప్పుల్లో పెరిగి, చివరకు అప్పుల్లోనే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక వేళ వరుణుడు కరుణించి సకాలంలో వర్షాలు పడితే మంచి దిగుబడి వస్తే గిట్టుబాటు ధరలు ఉండదు. పండించిన పంటను అట్లానే పశువులకు వదిలి వేయవలసి వస్తుంది. ఇలా ప్రతి ఏడాది ఏదో ఒక విధంగా రైతులు నష్టపోవడమే తప్ప మరో మార్గం లేకుండా పోతుంది. ఈ ఏడాది ఇప్పటి ఖరీఫ్ పూర్తి అయి రభీ వస్తున్నా పశ్చిమ ప్రాంతంలో చినుకు జాడలేదు. దీంతో పనులు లేక వ్యవసాయ కూలీలు, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక రైతులు వలస బాటపట్టారు. ఇప్పటికే చాలా గ్రామాల్లోవలసలు పోతున్నారు. దసర పండుగ వెళితే ఇక పశ్చిమ ప్రాంతాలలో గ్రామాల్లో వృద్దులు, పిల్లలు తప్ప ఎవరూ కనిపించే పరిస్థితి లేదు. పార్టీలు మారినా,పాలకులు మారినా మా తల రాత మారడం లేదని ప్రజలు,నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రముఖ్యమంత్రులుగా రాయలసీమకు చెందిన వారు అయినా రాయలసీమ ప్రజలకు వరిగింది ఏమి లేదు. ముఖ్యంగా రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, లాంటి ప్రాజెక్టులు పూర్తి చేయడమే కాకుండా 106 చెరువులకు హంద్రీనివా ద్వారా నీరు నింపితే రాయలసీమకు శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టినట్లు అవుతుంది. ఈ ప్రాంతంలో పరిశ్రమలు తీసుకురావడం వలన కూడా కొంత వలసలను నివారించే అవకాశం ఉంది. ఈ ఏడాది రైతులు పెట్టిన పెట్టుబడులు ఒక్క రూపాయి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు. కనుక కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడమే కాకుండా రైతుల రుణాలు మాఫీ చేసి ఆదుకోవాలని కర్నూలు జిల్లా వాసులు తమ జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి ఖచ్చితంగా ఒక వరం ప్రకటించి వెళతారని ఆశిస్తున్నారు.

.... ఇట్లు , కర్నూలుజిల్లా వాసులు

ముఖ్యమంత్రికి సీపీఐ బహిరంగ లేఖ...

కరువు జిల్లాగా ప్రకటించాల్సిందే

విశాలాంధ్ర- పత్తికొండ : కర్నూలు జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి కి భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా సమితి బహిరంగ లేఖను బుధవారం పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనం ఆవరణంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాలు లేక అర కొర కురిసిన వర్షాలకు రైతులు సాగు చేసిన ప్రధాన పంటలన్నీ ఎండిపోయి,పంట దిగుబడికి పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కరువు నష్టాన్ని అంచనా వేసి, ఎకరాకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట పెట్టుబడికి రైతులు బ్యాంకుల్లో తీసుకున్న అన్ని రకాల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు 90% సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాల కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్న రైతులు, వ్యవసాయ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 200 రోజులు పని కల్పించి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎల్.ఎల్.సి,హంద్రీనీవా కాలువ కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు జనవరి 15 వరకు సాగు నీరు అందించి పంట పొలాలను కాపాడాలన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, పందికోన సిపిఐ శాఖ కార్యదర్శి జొహరాపురం కాశి, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు : జిల్లాను కర్నూలు జిల్లాగా ప్రకటించి కరువు శాఖ చర్యలు వెంటనే చేపట్టాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ కరపత్రాలు, పార్టీ కార్యాలయం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి. జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సిపిఐ నాయకులు శ్రీనివాసరావు,రమేష్,అన్వర్, రామచంద్ర, కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సోమన్న,యస్. షాబీర్ భాష, ఏఐటియుసి నాయకులు, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయల నిధులను వెచ్చించి,జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో వైఫల్యం చెందారని, అదేవిధంగా 25 వేల కుటుంబాలు చేనేత మీద ఆధారపడినటువంటి టెక్స్ టైల్ పార్క్ రద్దు చేయడం జరిగిందని అంటు పలు వాగ్దానాలు విస్మరించిన దానిపై ఈనెల 19న ఎమ్మిగనూరు పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం ముందు బహిరంగ లేఖను విడుదల చేసి,పట్టణ ప్రజలకు పంచడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

పంపన గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్,సిపిఐ మండల కార్యదర్శి బిటి.చిన్నాన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సమీవుల్లా, విజయేంద్ర,మల్లికార్జున గౌడ్,కాజా,రోషన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ముఖ్యమంత్రికి సిపిఐ బహిరంగలేఖ.. కరపత్రాల పంపిణీ, విస్తృత ప్రచారం కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి బహిరంగ లేఖ కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం చేయడం జరిగిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు సుల్తాన్, రామాంజనేయులు, మహబూబ్ బాషా,రవి, వెంకట్ రాముడు, మిన్నళ్ల రైతులు పాల్గొన్నారు.

పింఛన్ అందక వితంతువు కంటతడి

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో 20 నెలల నుండి వితంతు పెన్షన్ అందడం లేదంటూ బండి ఫాతిమా బుధవారం కంటి తడి పెట్టారు. భర్త బండి వలి డ్రైవర్ పనిగా చేస్తూ అనారోగ్యంతో మృతి చెందాడు. 20 నెలలు అయిందని వితంతు పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ అధికారులు చుట్టూ తిరిగిన ఎవరు కనికరించం లేదంటూ బోరున విలిపించారు .సచివాలయం మూడులో వితంతు పింఛన్ కోసం వాలంటీర్లకు అధికారులకు సరైన కాగితపత్రాలు అందజేసిన ఇంతవరకు పింఛన్ అందలేదని వాపోయారు .భర్త చనిపోవడంవల్ల కూలి పని చేస్తూ నలుగురు పిల్లలను పోషించడం కష్టంగా మారిందన్నారు .పింఛన్ కోసం సంబంధిత అధికారులకు అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదని. అప్పుడు ,ఇప్పుడు వస్తుందంటూ అధికారులుకాలయాపన చేశారు.వితంతు పింఛనుచేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండల సీపీఐ కార్యదర్శి పెద్ద హేట మారెప్ప, సహాయ కార్యదర్శి రంగన్న ఆరోపించారు .వితంతు పింఛన్ అందించాలంటూ ఎండిఓ సుహాసిని దృష్టికి తీసుకెళ్తే సరైన కాగితాలు తీసుకువస్తే చూస్తానంటూ వెళ్ళిపోయారు. అర్హులైన వితంతువులు ఎవరు పట్టించుకోవడంతో బాధితురాలు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. సచివాలయం సెక్రటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ సచివాలయంకి వస్తే వితంతు పింఛన్ మంజూరు కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వాలంటరీ నిర్లక్ష్యం వల్ల భర్త చనిపోయిన ఇంకా జీవించినట్లు ఆన్లైన్లో చూపించడం వల్ల బాధితురాలికి వితంతు పింఛన్ అందకుండా పోయింది.

ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ రాజోలిబండ డైవర్షన్ స్కీంకు కుడి కాలువ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు, ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. కర్నూలును కరువు జిల్లాగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, నాయకులు చంద్ర, తిక్కన్న,డోలు హనుమంతు, రెక్కల గిడ్డయ్య, నాగరాజు, వీరేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

చేపల వినియోగంతో అత్యధికంగా పోషక ప్రయోజనాలు



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : చేపల వినియోగంతో అత్యధికంగా పోషక ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్ ఎదురుగా నెలకొల్పబడిన ఫిష్ ఆంధ్ర సూపర్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పార్లమెంట్ సభ్యులు డా. సంజీవ్ కుమార్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మరియు ఫిషరీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషక విలువల ఖజానా అయిన చేపలను వినియోగించడం ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు.ఇతర ఆహారాలతో పోలిస్తే చేపల్లో అత్యుత్తమమైన ప్రోటీన్ లభిస్తుందన్నారు. జిల్లాలో మత్స్య సంపద అధికంగా ఉందని, వినియోగం పెరిగితే మత్స్యకారులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఎం.పీ డా. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా చేపలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్నంత మత్స్య సంపద దేశంలో ఎక్కడా లేదన్నారు. ఫిషరీస్ శాఖ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఫిషరీస్ శాఖ సహకారంతో ఏర్పాటు చేయబడిన చేపలమ్మే షాపులు 71 ఉన్నాయన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది ఏపీయూడబ్ల్యూజే

ఆలూరు మహాసభలో మాట్లాడుతున్న ఐజేయు నాయకులు నాగరాజు

విశాలాంధ్ర - చిప్పగిరి: రాష్ట్రంలోనే జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసేది ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం మాత్రమేనని ఐజేయు నాయకులు నాగరాజు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు వాసవి కళ్యాణ మండపము నందు ఆలూరు జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో తాలూకా మహాసభలను నిర్వహించడం జరిగింది.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఐజేయు నాయకులు నాగరాజు, జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు నాగరాజు గౌడ్ ,జిల్లా యూనియన్ నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జ్ వైకుంఠ మల్లికార్జున చౌదరి, తాలూకా యువ నాయకులు అర్థ గేరి రఘు ప్రసాద్ రెడ్డి, దేవనకొండ వైసీపీ నాయకులు రామచంద్రారెడ్డి, చిప్పగిరి జెడ్పిటిసి సభ్యులు వీరుపాక్షి, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్, సిపిఐ నాయకులు భూపేష్, ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ జర్నలిజం వృత్తి కత్తి మీద సాము లాంటిదని ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడే ఒక జర్నలిజమని ఆ జర్నలిజం లో ఆటుపోటులు ఎదురైనప్పుడు జర్నలిస్టులకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు అలుపెరుగని పోరాటం చేసేది ఒక ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు మాత్రమేనని కనుక జర్నలిస్టులు అందరూ కలిసిమెలిసిగా ఉంటూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని సభాముఖంగా తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులకు హాజరైన ప్రతి ఒక్కరికి శాలువా పూలమాలతో సన్మానిస్తూ మేమేంటోని అందజేశారు.అదేవిధంగా ఆలూరు ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన నూతన కమిటీ సభ్యులను పూలమాలలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ముఖ్యంగా జర్నలిస్టు సేవలను కొనియాడుతూ బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్, ఆలూరు తాలూకా నాయకురాలు శశికళ కృష్ణమోహన్ జర్నలిస్టుల సేవలను కొనియాడుతూ జర్నలిస్టుల తాలూకా మహాసభకు హాజరైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఒక్కో చేతి వాచ్ ను బహుమతిగా ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఏపీయూడబ్ల్యూజే నాయకులు కొండప్ప, సుంకన్న, స్వరూప్ కుమార్, రాజేష్, చంద్రమోహన్, తాలూకా అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి చంద్రబాబు, ఉపాధ్యక్షులు తిమ్మప్ప, నూతన కమిటీ సభ్యులు ఆలూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆర్‌యూ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించాలి

కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి...ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, డి సోమన్న, ఎస్ షాబీర్ భాష లు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన చేదోడు కార్యక్రమానికి విచ్చేస్తున్నటువంటి సీఎం జగన్ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి ఫ్యాకల్టీ పోస్టులు, ప్రొఫెసర్ పోస్టులు-16, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు-29, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్టులు-68 తక్షణమే భర్తీ చేయాలని, డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాలు లేక గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు వలసలు పోయేటువంటి పరిస్థితి, కరువు కాటకాలతో అలమటిస్తుంది. జిల్లాలో చదువుతున్నటువంటి ప్రతి విద్యార్థికి కూడా కరువు స్కాలర్షిప్ ఇచ్చి, కరువు ప్రాంత అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని రేపు జరగబోయే చేదోడు కార్యక్రమంలో ఈ ప్రకటనలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి అశోక్, నాయకులు రాజశేఖర్, శివరాజు,రవి, విష్ణు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బంది వైఫల్యమే..

విశాలాంధ్ర - పెద్దకడబూరు : బర్త్ సర్టిఫికెట్ కోసం రెండు నెలలుగా తిరుగుతున్నా ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ ఆరోపించారు. బుధవారం పెద్దకడబూరులోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నర్సులు స్వప్న, రేణుకలపై వైద్యాధికారి రవికుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామానికి చెందిన జహిదాబి రెండు నెలల క్రితం ఆసుపత్రిలో కాన్పు అయి ఆడబిడ్డ పట్టిందని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నర్స్ స్వప్న బర్త్ సర్టిఫికెట్ కోసం రేపు రా, ఎల్లుండి రా అని ఆసుపత్రి చుట్టూ తిప్పించుకుంటుందే కానీ పని జరగడం లేదన్నారు. ఈ రోజు కూడా వెళితే వారం తర్వాత రండి మాకేం పనులు లేవా అంటూ తిప్పి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైద్యాధికారిని శాంతిజ్యోతి స్పందించి తక్షణమే నర్సులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ రవి కుమార్ కు అందజేశారు.

టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-కోసిగి : టిడిపి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మంత్రాలయం టిడిపి ఇన్ తిక్క రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎనిమిదవ వార్డ్ లోని సిద్ధప్పపాలెంలో మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. మూగలదొడ్డి గ్రామంలో అనారోగ్యంతో ఉన్న టిడిపి కార్యకర్త చంద్రన్న పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వక్రాని.వెంకటేశ్వర్లు , నాడిగేని అయ్యన్న, రంగడు, మహాదేవ , కొండగేని. వీరారెడ్డి, భరద్వాజ్ శెట్టి, మారెప్ప , వడ్డే. రామయ్య ,ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

స్టాంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదుల తీర్మానం

విశాలాంధ్ర- పత్తికొండ : 20 రూపాయల స్టాంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పత్తికొండలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ కార్యాలయంలో స్టాంపు నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, రంగస్వామి లు మాట్లాడుతూ కోర్టులో దాఖలు చేసే ప్రతి పిటిషన్ పై 20 రూపాయలు స్టాంపు వేసే విధంగా ఏపీ రాష్ట్ర బార్ అసోసియేషన్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడు, ఎంసీ ఎస్ నాయుడు, సత్యనారాయణ, రమేష్ బాబు, శ్రీనివాస రెడ్డి, సురేంద్ర, రవి ప్రకాష్, మల్లికార్జున,నరసింహయ్య, బాల భాష, మహేష్, ప్రసాద్ బాబు, దామోదరచారి, రవికుమార్,భాస్కర్,శ్రీకాంత రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులంతా సంఘటితం కావాలి

విశాలాంధ్ర - కోడుమూరు : వ్యవసాయ కార్మికులంతా సంఘటితం కావాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ,నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ లు అన్నారు. బుధవారం మండలంలోని వెంకటగిరి గ్రామంలో వ్యవసాయ కార్మికుల మేటీలతో సమావేశం నిర్వహించారు.ఈ సధర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. పనులులేక వ్యవసాయ కూలీలు వలసపోతున్నా ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడ లేదని విమర్షించారు. రాష్ట్రంలో ఏర్పిడిన కరువు పరిస్తితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతులను,వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం తాలుకా అధ్యక్షులు మునిస్వామి, రామకృష్ణ,మదు,గిడ్డమ్మ, రాముడు,హనుమంతు,కర్రెన్న,పెద్ద గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త కళను పంచేందుకు తరలి వచ్చినగౌరీ సిల్క్

సినీనటి అనసూయ

విశాలాంధ్ర -కర్నూలుసిటీ : మగువల హుందా తనంతో పాటు సరికొత్త కళను పంచేందుకు గౌరీ సిల్క్ కర్నూలు తరలివచ్చిందని సినీనటి అనసూయ పేర్కొన్నారు. స్థానిక గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గౌరీ సిల్క్ వస్త్ర షోరూమ్ ను బుధవారం తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి టీజీ భరత్,గౌరీ సిల్క్ యజమాని కార్తీక్ కుటుంబ సభ్యులతో కలిసి అనసూయ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పట్టుతో పడనీ ఏడడుగులని.."అన్న సరికొత్త నినాదంతో వస్త్ర ప్రపంచాన్ని జిల్లా ప్రజలకి అందుబాటులోకి తీసుకురావడం హర్షించదగ్గ విషయన్నారు.నవరాత్రి, దసరా వేడుకలను మా పట్టుతో పరమ లింపుతో సరికొత్త జీవితం ఆరంభించాలని కోరారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ కర్నూలు నగరానికి తలమానికమైన కొండారెడ్డి బురుజుకు ఎంత ప్రత్యేకత ఉందో.. మా గౌరీ సిల్క్ కు కూడా అంతే స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రారంభోత్సవ శుభ సందర్భంగా 21 శాతం తగ్గింపు ధరలు. అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు. గతంలో ఆకృతికి మహిళలు ఏ విధంగా ఆదరిస్తున్నారో.. అంతే స్థాయి లో గౌరీ సిల్క్ కు కల్పించాలని కార్తీక్ వినియోగదారులను కోరారు.